క్లుప్తంగా

సర్వే పనుల పరిశీలన



సంకుపాలెంలో సర్వేరాళ్లను పరిశీలిస్తున్న ఆర్డీఓ అప్పారావు

చీపురుపల్లి: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకంలో భాగంగా భూరీసర్వే పూర్తయిన మండలంలోని సంకుపాలెం గ్రామంలో సర్వే రాళ్ల పాతే పనులను ఆర్డీఓ ఎం.అప్పారావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సర్వే సిబ్బందితో మాట్లాడుతూ భూరీసర్వే పూర్తయిన గ్రామాల్లో సర్వే రాళ్ల ఏర్పాటు పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అధికారులు నిర్దేశించిన సరిహద్దుల ప్రకారం రాళ్లు పాతాలన్నారు. తహసీల్దార్ ఎం.సురేష్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

బీమా తక్షణ సహాయం అందజేత



మృతుడి భార్యకు నగదు అందజేస్తున్న ప్రసాద్

మెరకముడిదాం: మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన జమ్ము నాగరాజు శనివారం మృతి చెందారు. ఆయన భార్య వెంకటలక్ష్మికి వైఎస్సార్ బీమా తక్షణ సహాయంగా మండల జేసీఎస్ కన్వీనర్ కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్ రూ.10 వేలు అందజేశారు. మిగిలిన రూ.90 వేలు ఖాతాలో వెంకటలక్ష్మి జమవుతాయని ప్రసాద్ తెలిపారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతి ర్యాలీ



ర్యాలీ చేస్తున్న ఫాస్టర్లు

చీపురుపల్లి: మణిపూర్‌లో మారణకాండను నిరసిస్తూ ఫాస్టర్స్ ఫెలోషిప్ సేవకుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ మణిపూర్‌లో జరుగుతున్న దారుణాలను కేంద్ర ప్రభుత్వం అరికట్టాలని, అక్కడ శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. చీపురుపల్లి, గరివిడి, గుర్ల, మెరకముడిదాం మండలాలకు చెందిన ఫాస్టర్లు, జిల్లా మైనారిటీ పట్టభద్రుల అధ్యక్షుడు ఆశాజాన్ పాల్గొన్నారు.


జంగిల్ క్లియరెన్స్



తుప్పల తొలగింపు పనులను చేయిస్తున్న సర్పంచ్ కొండలరావు

కొత్తవలస: మండలంలోని తుమ్మికాపల్లి రోడ్డులో సర్పంచ్ విరోతి కొండలరావు ఆధ్వర్యంలో శనివారం జంగిల్ క్లియరెన్స్ చేశారు. కొత్తవలస నుంచి వడ్డిపేట మీదుగా తుమ్మికాపల్లి వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న తుప్పలను జేసీబీ సహాయంతో తొలగించారు. వర్షాలకు రోడ్డు పక్కన తుప్పలు, పిచ్చిమొక్కలు ఏపుగా పెరగడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. సర్పంచ్ స్పందించి రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా చర్యలు తీసుకున్నారు. తుప్పలను తొలిగించడంతో గ్రామస్తులు, ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వ్యాసరచన, వక్తృత్వ పోటీలు



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

చీపురుపల్లి: స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని బెజ్జిపురం యూత్ క్లబ్ నేతృత్వంలో పట్టణంలోని బి.ఆర్.అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 'బాలలకు అందుబాటులో న్యాయం' అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను శనివారం నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతల పేర్లను ప్రకటించారు. వీరికి స్వాతంత్ర్య దినోత్సవం రోజున బహుమతులు అందజేయనున్నామని నిర్వాహకులు తెలిపారు. గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ రాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్సార్ మూర్తికి నివాళులు

విజయనగరం టౌన్: ఆంధ్రప్రదేశ్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ మాజీ ఉపాధ్యక్షుడు, ప్రేమసమాజం అధ్యక్షుడు దివంగత డాక్టర్ బీఎస్సార్ మూర్తి సంతాపసభ ఫూల్‌భాగ్‌లో ఉన్న స్కౌట్స్ శిక్షణ కేంద్రంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కౌట్స్ చీఫ్ కమిషనర్ ఈపు విజయకుమార్, కార్యదర్శి వాక చిన్నంనాయుడు, కార్యదర్శి నారాయణమూర్తి, తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో స్కౌట్స్ ప్రతినిధులు కనకమహాలక్ష్మి, దుర్గా నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే లక్ష్యం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కడుబండి



లక్కవరపుకోట: కళ్లేపల్లిలో మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

లక్కవరపుకోట: పేదరికం నిర్మూలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కళ్లేపల్లి గ్రామంలో శనివారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కలనాయుడు బా బు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతీ కుటుంబానికి పథకాల ద్వారా కలిగిన లబ్ధిని వివరించి, సమ స్యలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ పార్టీలకతీతంగా పథకాలు అందిస్తున్నామని, సంక్షేమం, అభివృద్ధికి సీఎం జగన్ సమప్రాధాన్యం ఇస్తు న్నారని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో అరకొరగా పథకాలు అమలు చేశారని, వాటిని కూడా జన్మభూమి కమి టీలకు లంచాలు ఇచ్చేవారికి, టీడీపీ సానుభూతి పరు లకు అందించారని గుర్తు చేశారు. 2014లో వందల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు..ఏ ఒక్క హామీ అమలు చేయకుండా అన్ని వర్గాల ను మోసం చేశారని, ప్రజలకు అన్నీ గుర్తున్నాయని అన్నారు. చంద్రబాబుకు అధికార దాహం తీర లేదని, రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా బహిరంగ సభల్లో ప్రసంగాలు చేస్తూ, కార్యకర్తలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో టీడీపీ నాయకులు ఊళ్లలోకి వచ్చి బూటకహామీలు ఇస్తూ, మాయ మాటలు చెబుతారని వారిని నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచిం చా రు. ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, సర్పంచ్ గోకేడ ముసలినాయుడు, రేగ, చందులూరు ఎంపీటీసీలు బొడ్డు గణపతి, యడ్ల కిశోర్ కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు జెక్కాన సింహాద్రిప్పడు, తూర్పాటి అప్పలరాజు, బ్యాటరీ రాజు, పినిశెట్టి కిష్టప్పదొర, బోకం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



మెరకముడిదాం: బాడాంలో లబ్ధిదారులకు పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

ప్రతి గడపకూ సంక్షేమం

మెరకముడిదాం: రాష్ట్రంలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ నాయ కులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి. రమణరాజు, తాడ్డి వేణుగోపాలరావు, ఎస్.సీతారామరాజు అన్నారు. బాడాం గ్రామంలో శనివారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. అధికారులు,ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా కలిగిన లబ్ధిని వివ రించారు. అలాగే వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. పలుగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ కుటుంబానికి పరామర్శ



పైడితల్లినాయుడు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి బొత్స, ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గంట్యాడ: మాజీ ఎంపీ కొండపల్లి పైడితల్లినాయుడు భార్య చినఅప్పయ్యమ్మ ఇటీవల మృతిచెందారు. మండ ల కేంద్రంలోని ఆయన కుటుంబ సభ్యులను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ శనివారం పరామర్శించారు. జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్ కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

వృద్ధులకు అండగా సంక్షేమ పథకాలు



మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి ఓఎస్‌డి వాణిప్రసాద్

జామి: దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో వృద్ధులకు సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని డిప్యూటీసీఎం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రాజన్నదొర ఓఎస్‌డీ బీల వాణిప్రసాద్ అన్నారు. తన తల్లి లక్ష్మీనారాయణమ్మ వర్ధంతి సందర్భంగా మండలంలో అట్టాడ గ్రామంలో శనివారం బీఎస్ఆర్ ఆశ్రమంలో వృద్ధులకు దుస్తులు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో వీఎస్ఎన్ కుమార్, బుద్ధరాజువర్మ, ఇప్పలవలస గోపి పాల్గొన్నారు.

మొక్కలతోనే మానవ మనుగడ



తెట్టంగిలో మొక్కలను సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, ఉపాధి సిబ్బంది



బిళ్లలవలసలో 'నాభూమి-నాదేశం' శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకుడు నరసింహవర్మ, తదితరులు

గుర్ల/ మెరకముడిదాం: మొక్కలతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని, భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. 'నాభూమి–నాదేశం' కార్యక్రమంలో భాగంగా గుర్ల మండలంలోని తెట్టంగి, మెరకముడిదా మండలంలోని బిళ్లలవలస గ్రామంలో నాయకులు జమ్ము స్వామినాయుడు, టి.నరసింహవర్మ ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటారు. అనంతరం 'నాభూమి–నాదేశం' శిలాఫలకాలను ఆవిష్కరించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. స్థానిక నాయకులు జమ్ము లచ్చన్న, ఆ గ్రామాల పెద్దలు, ఉపాధి అధికారులు పాల్గొన్నారు.

విత్తన బంతులతో పచ్చదనం



వేపాడ కేజీబీవీలో విత్తన బంతులు తయారు చేస్తున్న విద్యార్థినులు

వేపాడ: విత్తన బంతులతో పచ్చదనం పెరుగుతుందని, పర్యావరణ పరిరక్షణకు విత్తన బంతులు ఎంతో దోహదపడతాయని ప్రకృతి వ్యవసాయ ఆర్టీఓ జి.హేమ సుందర్, ఆర్పీఎల్ ప్రకాష్ అన్నారు. బొద్దాం సుస్థిర వ్యవసాయ కేంద్రం రీజనల్ కో–ఆర్డినేటర్ వెంకటరావు నేతృత్వంలో బొద్దాం ఉన్నత పాఠశాల, వేపాడ కేజీబీవీ, కొండగంగుబూడి గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల, ఎస్.కోట మండలం వీరనారాయణం ఉన్నత పాఠశాలలో శనివారం సీడ్ బాల్ క్యాంపెయిన్ నిర్వహించారు. విద్యార్థులు చింత, కాగు, నేరేడు, వేప తదితర విత్తనాలను మట్టిలో కలిపి బంతులుగా చేశారు. ఇలా చేయడం వల్ల విత్తనాలను చీమలు, పక్షులు పాడుచేయవని ఆర్టీఓ హేమసుందర్ అన్నారు. విత్తన బంతులను కొండలపై ఖాళీ స్థలాల్లో వేయడం వల్ల వర్షాలకు విత్తనాలు మొలకెత్తుతాయని చెప్పారు. బొద్దాం పాఠశాలలో సర్పంచ్ రామలక్ష్మి, ఎంపీటీసీ పిల్లా లక్ష్మి పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గజపతినగరం: గజపతినగరం, మెంటాడ మండలాలకు సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ కృష్ణమూర్తి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మెంటాడ మండలం ఇద్దనవలస సబ్‌స్టేషన్, గజపతినగరం సబ్ స్టేషన్‌ల్లో 33 కేవీ కొత్త బ్రేకర్ పనులు చేపట్టనున్నిమని, రెండు మండలాల్లోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని, ప్రజలు సహకరించాలని కోరారు.

ద్విచక్ర వాహన వేలం రేపు

గుర్ల: స్థానిక పోలీస్ స్టేషన్‌లో 14వ తేదీన ద్విచక్ర వాహనం వేలం వేయనున్నట్లు ఎస్ఐ హరిబాబునాయుడు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 2021లో సారా తరలిస్తున్న కేసులో ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశామని పేర్కొన్నారు. వాహనాన్ని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సమక్షంలో వేలం వేయనున్నామని, ఆసక్తి గల వారు పాల్గొనాలని కోరారు.

17న గజపతినగరంలో..

దత్తిరాజేరు: మండలంలోని ఎస్.భూర్జవలస పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో మద్యం కేసులో సీజ్ చేసిన స్కూటీని ఈనెల 17న గజపతినగరం సర్కిల్ కార్యాలయంలో వేలం వేయనున్నట్లు ఎస్ఐ రాజేష్ శనివారం తెలిపారు. ఆసక్తి ఉన్న వారు వేలం పాటలో పాల్గొనవచ్చని చెప్పారు.

రెండు వార్డులు ఏకగ్రీవం

బొండపల్లి: మండలంలోని నాలుగు పంచాయతీ వార్డు మెంబర్ స్థానాలకు నిర్వహిస్తున్న ఉపఎన్నికల్లో రెండు వార్డులు ఏకగ్రీవం అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఈఓపీఆర్డీ సుగుణాకరరావు శనివారం తెలిపారు. మండలంలోని మరువాడ2 వార్డుకు దాసరి కాంత, ఒంపల్లి– 2 వ వార్డుకు దొంతల అప్పలనారాయణ ఒకొక్కరే నామినేషన్ వేశారని, వీరి నామినేషన్లను పరిశీలించిన తర్వాత ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు ప్రకటించామని ఆర్ఓ తెలిపారు.

డీపట్టాభూముల పరిశీలన



భూములను పరిశీలిస్తున్న తహసీల్దార్ ప్రసన్నకుమార్

వేపాడ: మండలంలోని వీలుపర్తి రెవెన్యూలో డీపట్టాభూములను తహసీల్దార్ ప్రసన్నకుమార్ శనివారం పరిశీలించారు. వీలుపర్తి రెవెన్యూలో డీపట్టా భూముల సమస్యపై పలు దిన పత్రికల్లో వచ్చిన కథనాలపై ఆర్డీఓ సూర్యకళ ఆదేశాలమేరకు భూములను పరిశీలించామని తహసీల్దార్ చెప్పారు. భూములకు సంబంధించిన రైతులతో మాట్లాడి వారి సమస్యను తెలుసుకున్నారు. జిల్లా అధికారులకు నివేదిక అందిస్తామని తహసీల్దార్ తెలిపారు. ఆయన వెంట మండల సర్వేయర్ అప్పలనాయుడు ఉన్నారు.


ప్రతీ ఇంటిపై జాతీయ జెండా



జాతీయ జెండాలను పంచిపెడుతున్న బీజేపీ నాయకులు

శృంగవరపుకోట: ప్రతీ ఇంటిపై ఆదివారం నుంచి ఈ నెల 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం వరకు జాతీయ జెండాను ఎగురవేయాలని బీజేపీ నాయకులు డి.సూర్యారావు, దాశెట్టి దాశరధి ప్రజలకు సూచించారు. మండలంలోగదబూరు గ్రామంలో గిరిజనులకు జాతీయ జెండాలను శనివారం పంచిపెట్టారు. దేశ భక్తి, జాతి ఐక్యత,సమగ్రత జాతీయ భావంపై అవగాహన కల్పించారు. హర్ ఘర్ తిరంగా లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాలమేరకు గ్రామాల్లో జాతీయ పతాకాలను పంచిపెడుతున్నామని నాయకులు తెలిపారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



భీమసింగిలో పూజలందుకుంటున్న వేంకటేశ్వరస్వామి



అన్నంరాజుపేటలో తులసీ దళాల అలంకరణలో వేణుగోపాలస్వామి

జామి: మండలంలోని భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ వద్ద ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకలు వరప్రసాద్ ఆచార్యులు స్వామివారిని వివిధ పుష్పాలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో

అన్నంరాజుపేట వేణుగోపాల స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు రవి ఆధ్వర్యంలో స్వామివారిని తులసీదళాలతో అలంకరించారు. స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.

ఇంటి వద్దే మెరుగైన వైద్యం



సరయ్యవలసలో వైద్యసేవలందిస్తున్న డాక్టర్ సతీష్‌కుమార్



ఎం.కొత్తవలసలో గర్భిణుల హెల్త్ రిపోర్టులు తనిఖీ చేస్తున్న డాక్టర్ అనూజ్‌రాయ్

దత్తిరాజేరు/గజపతినగరం: 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఇంటి వద్దే మెరుగైన వైద్యసేవలందుతున్నాయని దత్తిరాజేరు, మరుపల్లి పీహెచ్‌సీల వైద్యాధి కారులు సతీష్‌కుమార్, అనూజ్ రాయ్ అన్నారు. దత్తిరాజేరు మండలంలోని సరయ్యవలస, గజపతినగరం మండలం ఎం.కొత్తవలసలో వారి ఆధ్వర్యంలో వేర్వేరుగా శనివా రం 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శిబిరాలు ఏర్పాటు చేసి ఓపీ(అవుట్ పేషెంట్) సేవలందించారు. సరయ్యవలసలో 52 మందికి, ఎం.కొత్తవ లసలో 71మందికి వైద్యసిబ్బంది వివిధ వైద్యపరీక్షలు చేశారు. అనంతరం గృహ సందర్శన చేసి దీర్ఘకాలిక వ్యాధులతో మంచంపైన ఉన్న రోగులకు వైద్యతనిఖీలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

గ్రంథాలయ శాస్త్ర పితామహుడి జయంతి



రంగనాథన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న రమణ, విద్యార్థులు

చీపురుపల్లి: గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ జయంతి వేడుకలను పట్టణంలోని జి.అగ్రహారం గ్రామీణ గ్రంథాలయంలో ఆశయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. రంగనాథన్ చిత్రపటానికి ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ, పాఠకులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం రమణ మాట్లాడుతూ గ్రంథాలయ శాస్త్రం అభివృద్ధికి రంగనాథన్ ఎంతో కృషి చేశారని చెప్పారు. గ్రంథాలయాలను సద్వినియోగించుకోవాలని, పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

స్నేహభావంతో మెలగాలి



మాట్లాడుతున్న ఎస్ఐ సన్యాసినాయుడు

చీపురుపల్లి రూరల్: గ్రామాల్లో ప్రజలంతా స్నేహభావం,ఐకమత్యంతో మెలగాలని ఎస్ఐ సన్యాసినాయుడు సూచించారు. మండలం లోని రావివలస గ్రామంలో శనివారం సామాజిక న్యాయ అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చిన్న చిన్న విషయాలకు గొడవలు పడవద్దని, తగాదాలకు దూరంగా ఉండాలని చెప్పారు. గొడవలు పడి కేసుల్లో ఇరుక్కుని సమ యం, డబ్బులు వృథా చేసుకోవద్దని, సమస్యలను స్థానిక పెద్దల సమక్షంలో సామరస్య వాతావరణంలో పరిష్కరించుకోవాలని అన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బెల్ట్ దుకాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలపై అవగాహన



వేపాడలో రైతులకు సూచనలు చేస్తున్న ప్రకృతివ్యవసాయ ఆర్టీఓ హేమసుందర్

వేపాడ: వరుస క్రమంలో వరి నాట్లు వేయడం వల్ల చేనుకు బాగా వెలుతురు, గాలి తగులుతుందని, ఫలితంగా పంటను పెద్దగా చీడపీడలు ఆశించవని ప్రకృతి వ్యవసాయం ఆర్టీఓ జి.హేమసుందర్ అన్నారు. మండల కేంద్రంలో వరి పంట క్షేత్రాలను శనివారం ఆయన పరిశీలించారు. సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. పొలాల గట్లపై కూరగాయల పంటలను సాగు చేయడం వల్ల అదనపు ఆదాయం పొందవ చ్చని రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలను, జీవామృతం, కషాయాల తయారీని వివరించారు. ప్రకృతివ్యవసాయ మండల యాంకర్ రాము, ఐసీఆర్పీలు పాల్గొన్నారు.